



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 20 జూలై 2025 పేజీలు : 10

## డబుల్ రోడ్డుగా మారనున్న
# రాయికోడ్ రోడ్లు

తాటిపల్లి నుండి మక్త క్యాసారం 10.కిమీ

సింగితం నుండి కోడూరు 09.కిమీ

మంత్రి దామోదర చొరవతో రూ.42 కోట్ల పనులకు జీవో విడుదల


# దంచి కొట్టిన వాన.. పొంగిపొర్లిన వాగులు



గత కొన్ని రోజులుగా వేసవిని తలపించిన ఎండలు పోయి అకస్మాత్తుగా మారిన వాతావరణం చేత వాన దంచి కొట్టింది. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి, అందోల్ మండలాల్లో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వాగులన్నీ పొంగిపొరిలాయి. మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి వాగులు పొంగిపొర్లడంతో పంటచేల వద్ద పనిచేసే రైతులు ఇంటికి చేరే మార్గంలో పొర్లుతున్న వాగులు దాటలేక ఇబ్బంది పడ్డారు. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి చేలలో వేసిన పంటలకు వరద తాకిడి ఎక్కువై కొట్టుకుపోయాయి.

# అక్రమ మట్టి తవ్వకాలు

## చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు



అల్లాదుర్గం. మండలంలో. అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న మైనింగ్ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు అని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మొరం మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా. అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ, ప్రైవేట్, పట్టా భూములులో రాత్రి పగలు తేడా లేకుండా దళారులు, అక్రమార్కులు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదవాడికి మట్టి కావాలంటే ఎన్నో ఆంక్షలుపెట్టే అధికారులు

# మాస్టర్ మైండ్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ...!





– ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

**జగదేవపూర్ : జూలై 19(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్ లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ పట్లోల్లా రాఘవేంద్ర రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ పట్లొల్ల కిరణ్ రెడ్డి హాజరయ్యారు. అంతకు ముందు పోతురాజులు , బోనాలు విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక బోనాల పండుగ అని చెప్పారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో , రాష్ట్రంలోని ప్రాంతాలలో పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. కుటుంబ సభ్యులకు ఆనందం విజయాలు సుఖసంతోషాలు ఆయురారోగ్యం ఆష్టాశ్వర్యాలు ఇవ్వాలని అమ్మవారి దయ మీపై ఎల్లవేళలా ఉండాలని అలాగే మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ బోనాల పండుగను ఘనంగా జరపడానికి సహకరించిన పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమన్ని ప్రిన్సిపాల్ ప్రవీణ్ , షేకర్ గీత కీలక పాత్ర పోషించారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రు లు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ



**రాయపోల్ జులై 19 ప్రజా జ్యోతి** ఆషాడ మాసంలో గ్రామదేవతలకు బోనాలు ఊరేగింపులతో గ్రామాలలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించి అమ్మవారులకు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ కోరుకుంటారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాల ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలందరూ కలిసి ఉత్సాహంగా నిర్వహించే బోనాల ఉత్సవాలకు గ్రామస్తులందరూ ఉల్లాసంగా పాల్గొని మొక్కలు చెల్లించుకుంటారు. పిల్లాపాపలతో కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఉండాలని రైతులు పండించే పంటలు సమృద్ధిగా పండి రైతులకు లాభాలు చేకూరాలని వర్షాలు సమృద్ధిగా కురుస్తూ చెరువులు కుంటలు నిండి జలకళ సంతరించుకోవాలని ప్రజలు గ్రామదేవతలను కోరుకున్నారు. బోనాల ఉత్సవాలలో పద్మశాలి సంఘం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నిర్వహించుకున్నారు.

# జనగామ ఎమ్మెల్యే ను పరామర్శించిన చేర్యాల బార్ అసోసియేషన్ సభ్యులు



చేర్యాల జూలై19(ప్రజాజ్యోతి): ఇటీవల ఎర్రవెల్లి కెసిఆర్ ఫామ్ హౌస్ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్ళి చేర్యాల బార్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి తో మాట్లాడి ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు.ఈ పరామర్శలో బార్ ప్రెసిడెంట్ అరెళ్ల వీరమల్లయ్య,జనరల్ సెక్రటరీ తాటికొండ ప్రణీత్,జాయింట్ సెక్రటరీ పొన్నం సురేష్, కోశాధికారి గుస్కావెంకటేష్,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ,అంకని సురేందర్, సీనియర్ న్యాయవాదులు భూమిగారి మనోహర్, అరెళ్ల మహేందర్ మరియు న్యాయవాదులు పర్వతం రాములు, ఆనంతోజు వెంకట క్రిష్ణ, నీరటి రాజలింగం పాల్గొన్నారు.


## చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా విద్యాధికారి రాధా కిషన్



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 19** శనివారం వెల్దుర్తి ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి డి రాధా కిషన్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక పాఠశాల వెల్దుర్తి లో నాలుగో తరగతి లో గణితం బోధిస్తున్న దివ్య తరగతిని పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయులు చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్క్ బుక్స్ ప్రతిరోజు చూడాలని ఆయన తెలియజేశారు. ఉపాధ్యాయులచే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయాలని, ప్రైవేట్ విద్యార్థులు మన ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ.యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం సృజన మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ చుట్టూ పిచ్చి మొక్కల తొలగింపు




**జగదేవపూర్బీ జూలై 19(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను శనివారం గ్రామ కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్మూలనలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒకరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పిచ్చి గడ్డి ఉన్న చోట గడ్డి మందు పిచికారి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు చెత్త చెదారాన్ని రోడ్ల వెంట వేయవద్దని, చెత్త బండిలో వేయాలని కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన

**పెద్దపల్లి :** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపెల్లి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ధర్నా చేశారు.

# తెలంగాణ సాంప్రదాయం ఉట్టి పడేలా బోనమెత్తిన ఆడపడుచులు





వైభవంగా నిర్వహణ..

**కల్హే ర్./ నారాయణఖేడ్. 19.జూలై. ప్రజాజ్యోతి...**సంగారెడ్డి జిల్లాలోని నారగ్రం నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాలలో రాష్ట్రంలో ఘనంగా నిర్వహించే బోనాల పండుగను అత్యంత వైభవంగా బోనమెత్తిన పడుచులు. చల్లగా నూరేళ్లు చల్లగా దీవించు.. పాడిపంటలు వర్షాలతో కరుణించు అమ్మలను గా ఉన్న అమ్మ అంటూ అట్టహాసంగా బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యమైన బోనాల పండుగను నారాయణఖేడ్. కల్హే ర్. నిజాంపేట్ సిర్గాపూర్ మనుర్.తదితర. బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. పట్టణంలోని స్కూల్లో శనివారం స్టూడెంట్స్, టీచర్లు కలిసి అట్టహాసంగా నిర్వహించారు.ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి. హిందూ సనాతన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నపిల్లలకు తెలియజేసేలా స్కూల్ స్టూడెంట్స్ కి అమ్మవారి సాంప్రదాయ దుస్తులను ధరించి వేపాకులతో మట్టి కుండలో బోనం వండి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,తెలంగాణ బ్యాక్ డ్రాప్ డాన్సులు అందించాయి.పిల్లల్లో సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ సుస్మిత. పాల్గొన్నారు. . ప్రత్యేక ఆకర్షణలో విజేత స్కూల్ విద్యార్థులు పోతరాజు వేషాలు అమ్మవారి వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది . స్కూల్ ప్రిన్సిపాల్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలో తమ సంప్రదాయ సంస్కృతిని తమ పిల్లలకు తెలియచేటట్లు తెలంగాణ బోనాల యొక్క ప్రత్యేక చాటి చెప్పడమే తమ ఉద్దేశమని స్కూలు ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్కూల్స్ స్టాఫ్ తెలిపారు.

# సిద్దిపేటలోని ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించిన రైతులు




**అల్లాదుర్గం జులై 19 (ప్రజాజ్యోతి)** మెదక్ జిల్లాలోని వంద మంది రైతులు సిద్దిపేట లోని ఆయిల్ పామ్ తోటలను శనివారం అల్లాదుర్గం వ్యవసాయ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో సందర్శించారు ఈ సందర్భంగా లీవ్ పామ్ కంపెనీ డైరెక్టర్ డా. వై. ఎస్. రంగ నాయకులు మాట్లాడుతూజిల్లాలో అయి పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తుండటంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. చీడ పీడల బెడద తక్కువగా ఉండటం. 30 ఏళ్ల వరకు ఆదాయం లభించే అవకాశం ఉండటం, బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పదం చేసుకోవడంతో రైతులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారనీ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వస్తుందని ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 20,500/-. ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 2,05,000/- ఆదాయం వచ్చి ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,50,000/- పొందవచ్చునీ తెలియజేశారు. రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 %ఎఎ% లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమ నిబంధనల ప్రకారం 14 రోజులలోపు రైతు కాతాకు డబ్బు జమ చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి లీవ్ పామ్ కంపెనీ మేనేజర్ కృష్ణారావు, అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ మరియు అల్లాదుర్గ్ రైతులు పాల్గొన్నారు.

## నిరంతర అభ్యాసంతోనే కృత్రిమ మేధపై పట్టు

-గీతం విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవంలో డా.కిరణ్ కార్నిక్




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి జూలై 19 :**కృత్రిమ మేధస్సు యుగంలో యువత నిరంతర అభ్యాసాన్ని అలవర్చుకుంటేనే మంచి ఫలితాలు సాధించగలరని నాస్కామ్ పూర్వాధ్యక్షుడు డా. కిరణ్ కార్నిక్ అన్నారు. శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అభ్యాసం, భావోద్వేగ మేధస్సు, స్వీయ అవగాహన, సానుభూతి వంటి విలువలు అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో 2002 మందికి డిగ్రీలు, 100 మందికి పీహెచ్‌డీలు, 32 మందికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. విశిష్ట కృషికి గీతం మూడు గౌరవ డాక్టరేట్లు ప్రకటించింది. డా. బి. వెంకట్రామన్‌కి డీ.ఎస్సీ, అరుణాచలం మురుగనాథన్, ఆర్. వెంకటేశ్వరరావులకు డి.లిట్‌లు లభించాయి. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా, కార్యదర్శి ఎం.భరద్వాజ్ తదితరులు పట్టభద్రులను అభినందించారు. ఉత్తమ క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, తల్లిదండ్రుల హర్షాతిరేకంతో వేడుక వైభవంగా కొనసాగింది.

## మండల స్థాయి శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం.



**.. కల్హే ర్. 19.జూలై. ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో మండలానికి చెందిన పంచాయతీ అభివృద్ధి సూచికపై. పారిశుద్ధ్యం. నీటి లభ్యత లేనియెడల ప్రత్యాయ సౌకర్యం కల్పించడంఇది .. సిజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలపై అవగాహన మండల కేంద్రాలలో గ్రామాలలో దోమల బెడద నివారణ పై చర్యలు తీసుకోవడం మురికి కాలువల పారిశుద్య నిర్వహణ శుద్ధమైన నీటిని మిషన్ భగీరథ కుళాయిల ద్వారా అందించడం ఎలాంటి లీకేజీ. ని వెనువంటనే మరమ్మతులు చేయడం రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచ్ పై. మరణించిన వారి యొక్క నమోదు కొత్త వారి యొక్క నమోదు వార్డు స్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులతో తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి శిక్షణా. అన్ని మండల స్థాయి శాఖ అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేయడం జరిగింది .

# దంచి కొట్టిన వాన.. పొంగిపొర్లిన వాగులు



-నీట పాలైన పత్తి పంట



**అందోలు, జూలై 19, (ప్రజాజ్యోతి):** గత కొన్ని రోజులుగా వేసవిని తలపించిన ఎండలు పోయి అకస్మాత్తుగా మారిన వాతావరణం చేత వాన దంచి కొట్టింది. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి, అందోల్ మండలాల్లో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వాగులన్నీ పొంగిపొరిలాయి. మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి వాగులు పొంగిపొర్లడంతో పంటచేల వద్ద పనిచేసే రైతులు ఇంటికి చేరే మార్గంలో పొర్లుతున్న వాగులు దాటలేక ఇబ్బంది పడ్డారు. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి చేలలో వేసిన పంటలకు వరద తాకిడి ఎక్కువై కొట్టుకుపోయాయి. మొన్నటి వరకు వర్షాలు లేక ప్రత్యామ్నాయ పద్ధతులలో మొక్కలను కాపాడుకున్న రైతులు వరుణుడి ఉగ్రరూపానికి బలయ్యారు. బిజిలి పూర్ గ్రామానికి చెందిన ఏనే రాజు తన కి చెందిన 2 ఎకరాల చేనులో వేసిన పత్తి పంట పూర్తిగా నీట మునిగి కొట్టుకుపోయింది. పంటచేను పక్కనే ఉన్న వాగు పొంగిపొర్లడంతో పొలం గట్టు తెగిపోయి, వరద తన పొలం పైనుంచి పోవడంతో మట్టితో సహా చేలోని పత్తి మొలకలన్నీ కొట్టుకుపోయాయని, ఏపుగా పెరిగిన పంటపై చిగురించిన ఆశలన్నీ హరించుకుపోయాయని, మళ్లీ పంట వేసుకోవడానికి ఇది పంట విత్తుకునే సమయం కాదని, తనకు జరిగిన ఆర్థిక నష్టం భరించలేనిదని, ప్రభుత్వం ఆదుకోవాలని బోరున విలపించాడు. కాగా పంట చేల వద్ద పొలం పనులకై వెళ్లిన రైతన్నలు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వాగులన్నీ పొంగిపొరడంతో సాయంత్రానికల్లా ఇళ్లకు చేరుకోలేక అవస్థలు పడ్డారు. పొంగి పొర్లుతున్న వాగులు దాటడానికి సాధ్యపడకపోవడంతో జెసిబీల సహాయంతో ఒకరికి సాయంగా ఒకరు చేతులు పట్టుకొని ఒక్కొక్కరుగా వాగులు దాటారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా వాగుల వద్ద వంతెనలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేడు హౌసింగ్ బోర్డు కాలనీలో పోచమ్మ తల్లి బోనాలు



**జహీరాబాద్, జూలై 19( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డ్, కాలనీలో బోనాల పండగ నిర్వహిస్తున్నట్లు పోచమ్మ ఆలయ నిర్వా హకులు తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీ, వెంకటరమణ నగర్ కాలనీ, నారాయణ నగర్ కాలనీ, శాంతినగర్, రెడ్ హిల్స్ కాలనీవాసులు అందరూ ఈ బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ నిర్వాహకులు తెలిపారు. పోచమ్మ తల్లి అమ్మవారి ఆషాడ బోనాలు ఈ ఆదివారం 20వ తేదీ ఉదయం 10 గంటలకు హౌసింగ్ బోర్డ్ హనుమాన్ మందిరం నుండి బయలుదేరి పోచమ్మ ఆలయానికి చేరుకుంటాయి బోనాలు సమర్పించే భక్తులు, కాలనీవాసులు అందరూ ఈ ఊరేగింపులో సమయానికి పాల్గొని బోనాల ఊరేగింపును విజయవంతం చేయగలరని, ఊరేగింపు అనంతరం పోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వచనాలు పొంద గలరని తెలియజేశారు.

# డబుల్ రోడ్డు గా మారనున్న రాయికోడ్ రోడ్లు

-తాటిపల్లి నుండి మక్త క్యాసారం 10.కిమీ

-సింగితం నుండి కోడూరు 09.కిమీ

-మంత్రి దామోదర చొరవతో రూ.42 కోట్ల పనులకు జీవో విడుదల



**అందోలు, జూలై 19, (ప్రజాజ్యోతి):** నియోజకవర్గ పరిధిలోని రాయికోడ్ మండలానికి చెందిన రోడ్లు మంత్రి దామోదర చొరవతో డబల్ రోడ్లుగా మారనున్నాయి. ఇందుకు సంబంధించిన జీవో శనివారం విడుదల అవడంతో మండలానికి చెందిన ప్రజల సంతోషానికి అవధులు లేకుడా పోయాయి. రోజువారి విధులకై గత పదేళ్లుగా ఈ నరకపు కూపంలో తమ ప్రయాణాన్ని సాగిస్తున్నామని మంత్రి దామోదర చొరవతో ఈ ప్రాంతావాసుల సుఖవంతమైన ప్రయాణపు కల నెరవేరుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత మంత్రికి జేజేలు పలుకుతున్నారు. సింగితం నుండి కోడూరు వరకు 9 కిలోమీటర్ల మేర, తాటిపల్లి నుండి మక్త క్యాసారం వరకు 10 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు నిర్మాణానికి 42 కోట్ల రూపాయల నిధులతో జీవో విడుదలకు కృషి చేసిన మంత్రి దామోదర అందోల్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఒక విజన్ ఉన్న నేత అని, అభివృద్ధిని కాంక్షించే అపర భగీరథుడు అని, ఊకదంపుడు ఉపన్యాసాలు కాకుండా తాను చేసే పనులే మాట్లాడాలనే నిశ్చయంతో పని చేసే దార్శనికుడు అని, నియోజకవర్గ ప్రజలు మంత్రి పనితీరును కొనియాడుతున్నారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతి పట్ల సంతోషం వ్యక్తపరుస్తున్నారు. సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ దిశగా రోడ్లను అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతా రవాణా సదుపాయం మెరుగుపడుతుందని తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందని, తమ మండలంలో మంత్రి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని రాయికోడ్ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు కొడపాక పవన్ కు ఘనంగా సన్మానం







**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)** :ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ శిక్షణ ప్రోగ్రాంలో టేక్మాల్ మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు కొడపాక పవన్ కు హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ కమిషనర్ చంద్రయ్య మరియు హైకోర్టు అడ్వకేట్ కొంగర అనిల్ కుమార్ చేతుల మీదుగా హైదరాబాదులో సన్మానం చేయడం జరిగింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వారి హక్కులకు ఆటంకాలు జరిగిన హ్యూమన్ రైట్స్ సంస్థ కు తెలియజేసే విధంగా పనిచేస్తున్నందుకు పవన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాగే ప్రజల కోసం వారి హక్కుల కోసం పోరాటం చేస్తూ ప్రజలకు న్యాయం చేసే విధంగా మండలంలో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మెదక్ జిల్లా అధ్యక్షులు నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు, ప్రొఫెసర్ గాలి అనిల్ కుమార్, రఘునాథ్ అడ్వకేట్, మరియు ఫార్మర్ ప్రెసిడెంట్, ప్రశాంత్ హైకోర్టు అడ్వకేట్, కమలాకర్ హైకోర్టు అడ్వకేట్, శివశంకర్ హైకోర్టు అడ్వకేట్, నరసింహారెడ్డి హైకోర్టు అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం ప్రథమ పాత్ర పోషించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 19 జూలై :** జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం ప్రథమ పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మంతట 33 మంది ఎల్ డి ఎం లు మరియు ఆర్ ఎస్ ఈటీఐ (గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ) నుండి 11 మంది డైరెక్టర్లకు ఒక్కరోజు ఓరెంటేషన్ కార్యక్రమం శనివారం హైదరాబాదులో గచ్చిబౌలిలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ లొ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై అన్ని జిల్లాల ఎల్ డిఎం లను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగం చేశారు.జిల్లాలోని అన్ని రంగాల అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం చాలా కీలకమైన పాత్ర పోషించాలని తెలిపారు. వ్యవసాయం, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, ఇలా ఏ విభాగం తీసుకున్న బ్యాంకింగ్ రంగంతో ముడిపడి ఉంటుందని, అందుకని జిల్లా సమగ్ర అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం తోడ్పాటును ఇవ్వాలని అందుకు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకింగ్ రిలేటెడ్ ప్రభుత్వ పథకాలైన ఇందిర మహిళ శక్తి, రాజీవ్ యువ వికాసం, కార్పొరేషన్ లోన్లు తదితర పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ జీఎమ్ ఎస్ ఎల్ బిసి, ఎస్ బీఐ కన్వీనర్, జ్ఞాన సుప్రభాత్ జీఎమ్ ఏఫ్ ఐ డి డి ఆర్ బీఐ నుండి ఆర్ బీఐ, ప్రియవ్రత మిశ్రా డీజీఏ మ్ ఏ బియు నుండి ఎస్ బీఐ, శ్రీనివాస్ డీజీఎమ్ నాబార్డ్ మరియు ఎస్ ఏల్ బిసి అధికారులు, ఎం డి ఎం లు, డైరెక్టర్లు రసెటి ఆర్ ఎస్ ఈ టీ ఐ, లీడ్ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలు, చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు.





**అల్లాదుర్గం జూలై 19 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. మండలంలో. అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న మైనింగ్ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు అని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మొరం మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా. అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ, ప్రైవేట్, పట్టా భూములులో రాత్రి పగలు తేడా లేకుండా దళారులు, అక్రమార్కులు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదవాడికి మట్టి కావాలంటే ఎన్నో ఆంక్షలుపెట్టే అధికారులు దళారులకు, కాంట్రాక్టర్లకు పర్మిషన్ తీసుకోకపోయినా ఎందుకు స్వేచ్ఛగా వదిలేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. జెసిబిల సహాయంతో మట్టిని తరలిస్తూ అక్రమ మట్టి రవాణా జరుగుతున్న మైనింగ్ శాఖ అధికారులు అసలు కన్నెత్తి చూడడం లేదని తమకు బాధ్యత లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐబి తాండ సమీపంలోని ప్రభుత్వ పట్టా సర్వే నెంబర్లు లో ఇష్టానుసారంగా పెద్ద పెద్ద గుంతలతో గొయ్యలు తవ్వి మట్టిని తరలిస్తున్న మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాహాటంగా పగలు కూడా మట్టి తవ్వకాలు జరుగుతున్న అధికారులు ఎందుకు చూసి చూడనట్లు ఉండడమేమిటని సందేహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలోని గోరు గుట్ట వద్ద మట్టి తీసుకోవడం లేదని గ్రామస్తులు కోరుతున్నారు. ఒక ట్రాక్టర్ ట్రిప్పు ధర 800 నుండి 1200 వరకు దోచుకుంటున్నారు. అధికారులు అనుమతులు ఇచ్చిన మ్యాప్ లో ఎక్కడ నుండి ఎక్కడి వరకు మట్టిని తరలిస్తున్నారు. వాహనాల నెంబర్లు, ఏ సమయం నుండి ఏ సమయం వరకు మట్టిని తరలించవచ్చని వివరాలు ఉండాలి. ప్రభుత్వ అనుమతులు లేకుండా వాటిని తరలిస్తే వాహనాలను సీజ్ చేయాలి , మట్టి తరలిస్తున్న వారిపై ఫైన్ వేసి చర్యలు తీసుకోవాలి కానీ మైనింగ్ అధికారులు మామూళ్ల మత్తులో అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిని భయభ్రాంతులకు గురి చేయడం, దాడులకు పాల్పడం చేస్తూ భయాందోళనలు గురిచేస్తున్న అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దరితిస్తుంది. ఇప్పటికైనా మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జరపకుండా మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టా భూముల నుండి అధికారుల అనుమతులతో షరతులతో మట్టి తీసుకెళ్లాలి కానీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇతర ప్రాంతాలకు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తహసీల్దార్ వివరణ మట్టి తవ్వకాలకు తను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీడీవో చంద్రశేఖర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మైనింగ్ అధికారుల అనుమతి తీసుకోవాలని, పట్టా భూముల నుండి మాత్రమే మైనింగ్ శాఖ అధికారుల నుండి అనుమతులతో మట్టి తీసుకెళ్లాలని సూచించారు.

# ప్రజా సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా

చిరకాల వాంఛ నెరవేరింది

ఇది నిరంతర ప్రక్రియ

ఆహార భద్రత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి)** చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.హవేలిఘన్పూర్ మండలంలో రైతు వేదికలో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా శాసనస భ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం నడుస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా ఎంతోమంది నిరుపేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని...వారికిరేషన్ కార్డులను పంపిణీ చేసి మనస్ఫూర్యాన్ని అందించా లని ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు.ఈరోజు ఒక పండుగ వాతావరణం నెలకొందని గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు తిరుగుతూ ఇబ్బందులు పడే వారని ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలన లో, మీ సేవ లో అలాగే నేరుగా అధికారులకు రేషన్ కార్డు మంజూరు కోసం వచ్చిన దరఖాస్తుల విచారణ అనంతరం అర్హులైన వారికి పంపిణీ చేస్తున్నామన్నారు. పేదల కోసం వినూత్న సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.పేద వాళ్ళు కూడా కడుపు నిండా అన్నం తినాలని ఆహార భద్రత కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.. ఇది చరిత్ర లో మిగిలిపోయే నిర్ణయమన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం ప్రజల ఆరోగ్య శ్రేయస్సు ఎక్సైజ్ శాఖ...



**మనోహరాబాద్, జూలై 19 ( ప్రజా జ్యోతి )** మొక్కలు నాటి వాటిని సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని నర్సాపూర్ అబ్కారీ ఎస్ఐ మహమ్మద్ అజీజ్ అన్నారు.వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామంలో అబ్కారీ శాఖ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈత మొక్కలు నాటే కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులతో కలిసి స్థానిక చెరువు కట్టపై ఈత మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులు విరివిగా ఈత మొక్కలు నాటుకోవాలని వాటిని సంరక్షణ చేసి ఉపాధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పంచాయతి కార్యదర్శి నాగరాజు గౌడ్,గౌడ సంఘం నాయకులు నారాయణ గౌడ్,మధు గౌడ్,బిక్షపతి గౌడ్, రాములు గౌడ్,ముత్యాలు గౌడ్, నవీన్ గౌడ్,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన వెంకట లక్ష్మమ్మ



**శివ్వంపేట (ప్రజాజ్యోతి) జూలై 19:** శివ్వంపేట మండలంలో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న నాగేశ్వర్ గుప్త బదిలీపై వెళ్ళాక ఇంచార్జ్ ఎంపీడీవో గా తిరుపతిరెడ్డి బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే,సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ లో ఎంపీడీవో గా ఉన్న వెంకట లక్ష్మమ్మ బదిలీపై శివ్వంపేటకు రావడం జరిగింది,శనివారం నాడు శివ్వంపేట లో ఇన్చార్జ్ ఎంపీడీవో నుండి బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ,వారు మాట్లాడుతూ శివ్వంపేట మండల అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుంది అని అన్నారు, ఉద్యోగులు సమయపాలన పాటించాలని వారు సూచించారు,

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాల మేళ కార్యక్రమం



**సిర్గాపూర్ జూలై 19(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో శనివారం అంగన్ వాడి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పిల్లలు అంగన్వాడీ లో నేర్చుకున్న ఆటలు, పాటలు, కథలు, సృజనాత్మక నృత్యాలు తల్లిదండ్రుల ముందు చేసి ప్రదర్శించారు. పిల్లలతో నృత్యాలు, తల్లి దండ్రుల పిల్లలతో కలిసి నృత్యాలు చేసి అలరించారు. సిడిపివో సుజాత మాట్లాడుతూ...గ్రామస్థులు తల్లిదండ్రులు పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. అలాగే పిల్లలను అట, పాటల ద్వారా అంగన్వాడీ కేంద్రాలల్లో విద్యార్థులకు ఒత్తిడి లేకుండా మనశాంతిగా అర్థమయ్యే విదంగా నేర్పలన్నారు. ఈ కార్యక్రమంలో అజీమ్ ప్రేమ్జి సభ్యులు శ్రీపతి మణికుమార్, అంగన్వాడీ టీచర్స్ పార్వతి, సావిత్రి, నుస్రత్ బి, పుష్పలత, ఆశవర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సింగూరు నుండి ఘనపూర్ కు నీటిని విడుదల చేయాలి

**జాప్యం చేస్తే కలెక్టరేట్ ముట్టడిస్తాం**
**మండల అధ్యక్షులు హరీష్**

**కొల్చారం (ప్రజాజ్యోతి)** ఘన్పూర్ ఆయకట్టు పరిహావాక గ్రామాలైన ఏ నగండ్ల,పైతర ,కోనాపూర్ తుక్కాపూర్ ఘన్పూర్ , సంగయ్య పేట మరియు కిష్టాపూర్,రాంపూర్ సంబంధించిన వ్యవసాయ రైతులకు సింగూర్ నుండి సాగునీరు అందక రైతులు నష్టపోతున్నారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పంతులు హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విలేఖర్ల సమావేశం లో మాట్లాడుతూ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సింగూరు నుండి నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకులను ఎండ కట్టడానికి బీజేపీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. మంజీరా పరివారక గ్రామాలైన రైతులకు ఇప్పటివరకు కనీసం 0.5 టీఎంసీ నీరును సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘన్పూర్ ఆయకట్టుకు విడుదల చేయకపోవడ మేమిటని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీని చేయకుండా, అర, కోర రుణమాఫీ చేసి రైతులను మోసం చేస్తున్నదని ఆరోపించారు.అలాగే



కౌలు రైతులకు ఇప్పటివరకు ఎటువంటి భరోసా అందజేయలేదని, రైతుబంధు కూడా సంవత్సరానికి 15 వేలు ఇస్తానని ఇప్పటివరకు రెండు విడుతలను ఎగ కొట్టి, ఈసారి 9 వేలు రైతు భరోసా ఇచ్చామని గొప్పలు చెప్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సింగూరు నుంచి ఘన్పూర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయకపోతే పరివాహ చుట్టు పక్కన గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని ఎంపీల ప్లెక్సీ లకు పాలాభిషేకం

**నాలుగు లైన్ల రోడ్లు మంజూరు చేయించిన**
**డైనమిక్ ఎంపీ కి కృతజ్ఞతలు**
**జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్**

**మెదక్ (ప్రజాజ్యోతి)** జాతీయ రహదారిని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెదక్ ఎంపీ డైనమిక్ లీడర్ రఘునందన్ రావుకు మెదక్ జిల్లా పక్షాన కమలం శ్రేణులు పాలాభిషేకం చేశారు . శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో రామదాసు చౌరస్తా వద్ద దేశ ప్రధాని మోడీ ఎంపీ రఘునందన్ రావు ప్లెక్సీ చిత్రపటాలకు జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాసులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ 765 డి, హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి మెదక్ సెక్షన్ వరకు 63 కి,మీ ఎన్హెచ్ -765 డి, మెదక్ బైపాస్ నిర్మాణం ఇది 7 కిలోమీటర్లు వరకు యం,పి.గా గెలిచిన ఏడాది కాలంలోనే పై రోడ్లు విస్తరణలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి మంజూరు చేయించిన ఘనత ఎంపీ రఘునందన్ రావుదే అన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో అనేక సోలార్ లైట్ల,ప్రతి నియోజకవర్గానికి అంబులెన్సులు,చేగుంట అక్కన్నపేట్ రైల్వే బ్రిడ్జిలు నిర్మించడం జరిగిందన్నారు. జిల్లాలో రైల్వే స్టేషన్ సాధించడం జరిగింది.తూప్రాన్ మండలలో పోస్ట్ ఆఫీస్



ప్రారంభం,ఇలా రఘునందన్ రావు గెలిచిన ఏడాది కాలంలోని ఎన్నో అభివృద్ధి పనులు కార్యక్రమాలు మెదక్ పార్లమెంట్ పరిధిలో చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమ్మెలన్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, కిసాన్ మోర్చా ఏసి రెడ్డి,ఓబీసీ మోర్చా శివ, జిల్లా నాయకులు రంజిత్, లోకేష్, రమేష్, కల్కి నాగరాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మండల అధ్యక్షులు వీణ, శ్రీనివాస్ , మండల నాయకులు రాము, విటలేష్, మధు, శ్రీనివాస్, భాను, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా స్థాయి పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన సదాల లిఖిత

**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 19** మెదక్ ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి 60 మీటర్ల పరుగు పందెంలో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 9వ తరగతి విద్యార్థిని సదాల లిఖిత జిల్లాలో మొదటి స్థానంలో నిలబడి గోల్డ్ మెడల్ సాధించారని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ చేతుల మీదుగా విద్యార్థిని లిఖిత కు బహుమతి అందుకున్నారు. డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థానానికి ఎదగాలని జిల్లా ఆయన తెలియజేశారు. మరియు దీనికి ఇన్చార్జి గా ఉన్న ఎస్ నివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ కూడా అభినందనలు తెలియజేశారు.




## మందాపూర్ గ్రామంలో కేంద్ర బృందం పర్యటన



**అల్లాదుర్గం జూలై 19 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే లో భాగంగా శనివారం కేంద్ర బృందం సభ్యులు మండలంలోని మందాపూర్ గ్రామంలో పర్యటించారు. సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు సుమలత ఆధ్వర్యంలో స్వచ్ఛత స్థాయిని అంచనా వేయడానికి పరిమాణాత్మక, గుణాత్మక అనే పరిశుద్ధ ప్రమాణాల ఆధారంగా సర్వే చేశారు. తడి పొడి చెత్త సేకరణ, మంచినీటి సరఫరా, స్ట్రీట్ లైట్ అంశాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలు పాఠశాల ప్రాంగణం హెల్త్ సబ్ సెంటర్ మురికి కాలువలు షెడ్లను సందర్శించారు. కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, లింగప్ప ఎపిఓ సుధాకర్ కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు

## బాలికలు ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్లాలి



**సిర్గాపూర్ జూలై 19(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో మోటివేషన్ ట్రైనర్ మధుర బాలికలు ఆత్మ స్థైర్యంతో ముందుకు నడవాలని అన్నారు. శనివారం సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎంఈవో (ప్రధానోపాధ్యాయులు) నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలికలకు మనోధైర్యం ఇచ్చే ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ...పట్టుదల, దృఢ సంకల్పంతో ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఏకలవ్య స్ఫూర్తి కథ, విద్యలో మన లక్ష్యం చేరుకునే మార్గాలపై విద్యార్థులకు వివరించారు.

## నాటిన మొక్కలను పరిరక్షించాలి డీసీసీ ప్రధాన కార్యదర్శి



**సిర్గాపూర్ జూలై 19(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్ శివారులోని సీమ హనుమాన్ మందిరం వద్ద శనివారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు అంతర్గాం గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి కరణ్ మహారాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి స్థానిక భక్తులతో కలిసి మొక్కలు నాటి నీళ్ల పోశారు. అదేవిధంగా స్థానికంగా కొత్త బోరు వేసేందుకు భూమిపూజ కూడా చేశారు. నాటిన మొక్కలను పరిరక్షించాలని, అవి మనకు రక్షిస్తాయని వారు పేర్కొన్నారు.

# తక్కువ పెట్టుబడి భారీ దిగుబడి

**ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 19**ంవెల్దుర్తి మండల పరిధిలోని దామరంచ గ్రామంలో సిద్ది రెడ్డి గారి రాజిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వానకాలం 2025- 26 సంవత్సరంకి గాను ఆయిల్ ఫామ్ తోటల సాగుకు 32 మంది రైతులు ముందుకు రావడం జరిగిందని, మొత్తం మండలంలో 50 ఎకరాలకు పైగా భూమిని గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మొక్కల డిడి, డ్రిప్ డిడి పూర్తి చేసుకున్న రైతులకి ముందుగా ప్రణాళిక బద్దంగా ప్లాంటేషన్ చేయడం జరుగుతుంది. ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీని అందజేయడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకి డ్రిప్ సిస్టం కి సంబంధించి 100% సబ్సిడీ కాగా బీసీలకు 90% ఇతరులకు 80% రాయితీ లభిస్తుంది మొక్కలకు సంబంధించి 90% సబ్సిడీ అందించడం జరుగుతుంది.ఆయిల్ ఫామ్ పంటకి చీడపీడల బెడద తక్కువగా ఉంటుంది మరియు కోతుల బెడద ఉండదు. ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటలు కూడా వేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. బై బ్యాక్ పద్దతిలో కంపెనీ వారు ఉత్పత్తిని కొనుగోలు చేయడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కాబట్టి రైతులందరూ సబ్సిడీని ఉపయోగించుకుని సాగుకు ముందుకు రావాల్సిందిగా వ్యవసాయ శాఖ తరపున కోరుతున్నాం అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు సందేహాలు మరియు సలహాల కొరకు సంప్రదించవలసిన నెంబర్ 8977725910.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ఆయిల్ ఫామ్ శాఖ ప్రతినిధి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిడిదొడ్డి మండలాన్ని అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉంది

**విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని బి ఆర్ఎస్ నాయకులు**

**స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిఆర్ఎస్ నాయకులు బీటీ రోడ్ల పేరుతో పాదయాత్ర చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు**



**మిరుదొడ్డి :జూలై 19(ప్రజా జ్యోతి) :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే బీటీ రోడ్లకు నిధులు మంజూరై ఏండ్లు గడుస్తున్న రోడ్ల అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా కాకముందే కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు రాబోయే స్థానిక సంస్థ పేరుతో పబ్బం గడుపుతున్నారని బి ఆర్ ఎస్ నాయకుల పై మండిపడ్డారు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులే తప్ప బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులకు బిల్లులు రాక ఎంతో అవస్థలు పడ్డామని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుడైన చెరుకు శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నాయకులు లేదని మండిపడ్డారు దమ్ముంటే చర్చలకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం, మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక డంపుపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసుల కొరడా



**కోహెడ, జూలై 19 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కోహెడ పోలీసులతో కలిసి శంకర్‌నగర్ గ్రామ శివారులో జరిగిన అక్రమ ఇసుక డంపును పట్టుకొని భారీగా 70 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఈ డంపును నిర్వహిస్తున్న ఎస్ఎస్‌బీ బ్రిక్స్ యజమాని గజే సత్యనారాయణపై విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు ఈ దాడిని నిర్వహించారు. కేసును కోహెడ ఎస్ఐ అభిలాష్ నమోదు చేసి, మిగిలిన విషయాలపై విచారణ ప్రారంభించారు. డంపు చేసిన ఇసుకను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేయడం, పేకాట, జూదం, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్టు సమాచారమైతే వెంటనే మాకు తెలియజేయాలి అని విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించాలసిన ఫోన్ నంబర్లు: 8712667445, 8712667447, 8712667446సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అని టాస్క్‌ఫోర్స్ అధికారులు హామీ ఇచ్చారు..

## వీధి కుక్కల దాడిలో మృతి చెందిన చిన్నారి కుటుంబాని పరామర్శించిన

ంమాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మాజీ వైసీపీ రమాకాంత్ రెడ్డి,



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 19:** శివ్వంపేట మండలం రూప్ల తండాలో లావణ్య,ఓబ్యా దంపతులకు కుమారుడు నితిన్,వీధి కుక్కల దాడి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త,మాజీ వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించారు, అలాగే మహేష్ గుప్తా 10000 రూపాయలు, రమాకాంత్ రెడ్డి 5000 రూపాయలు బాధిత కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో మాలోత్ రూప్ల, మాలోత్ రాము, మాలోత్ వినోద్, మూడవత్ నర్సింగ్, జర్పుల రాజేందర్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే బోనాల జాతర



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 19:** శివ్వంపేట మండల కేంద్రంలో నేడే బోనాల జాతర,తెలంగాణలో బోనాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది,డప్పు చప్పులతో పోతరాజు వేషాలతో మహిళలు సంప్రదాయ దుస్తులను ధరించి అమ్మవార్లకు బోనాలు సమర్పించడం ఆనవాయితీ,తెలంగాణ పండుగను ఘనంగా నిర్వహించేందుకు శివ్వంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ముందుండి గుడి పరిసర ప్రాంతాలు శుభ్రం చేసి బోనాల ఏర్పాట్ల కోసం ప్రత్యేక లైట్లు,మైక్ సెట్ లు ఏర్పాటు చేశారు,సెక్రటరీ రమాదేవి మాట్లాడుతూ తెలంగాణలో ఘనంగా నిర్వహించుకునే బోనాల పండుగను పురస్కరించుకొని శివ్వంపేట మండల కేంద్రంలో అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు,ప్రజలందరూ సాయంత్రం 4 గంటలకు బోనాల ఊరేగింపు నిర్వహించుకోవాలని వారు సూచించారు,

## నాచారం దేవస్థానం చైర్మన్ కు ఘన సన్మానం




మెదక్ (ప్రజాజ్యోతి) శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నాచారం ఆలయ కమిటీ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పల్లెర్ల రవీందర్ గుప్తా శనివారం మెదక్ కు విచ్చేసిన సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బోర్లిపు శ్రీనివాస్ గుప్తా మెదక్ పట్టణ అధ్యక్షులు మేడిశెట్టి శ్యామ్ రావు ఘనంగా సన్మానించారు. నరసింహ స్వామి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి కి కృషి చేయాలన్నారు. సూదుర ప్రాంతాల నుండి స్వామి దర్శనం కోసం విచ్చేసే భక్తుల సౌఖర్యర్థం అన్ని వసతులు కల్పించాలని మాజీ చైర్మన్ చంద్రపాల్ నూతన ఆలయ చైర్మన్ కు సూచించారు.